## క్లుప్తంగా

### అంబటివలసలో భూరీసర్వే



సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బొండపల్లి: వైఎస్సార్–జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా అంబటివలస గ్రామంలో సమగ్ర భూరీసర్వేకు రెవెన్యూ అధికారులు మంగళవారం శ్రీకారం చుట్టారు. రైతుల సమక్షంలో వారి భూములను సర్వే చేస్తున్నారు. వీఆర్‌ఓ రమేష్, ఎంపీటీసీ తాళ్లపూడి అప్పలనాయుడు, సచివాలయ సర్వేయర్ పాల్గొన్నారు.

### కేజీబీవీ సందర్శన



మధ్యాహ్న భోజనాలను పరిశీలిస్తున్న అప్పారావు

జామి: మండలంలోని కుమరాం కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) బాలలహక్కుల పరిరక్షణ కమిటీ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు మంగళవారం సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను పరిశీ లించారు. రోజూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థి నులను ఆరా తీశారు.ఆయన వెంట ఎస్‌ఓ బి.జ్యోతి తదితరులు ఉన్నారు.

### గంట్యాడ ఎంఈఓగా విజయగౌరి



విజయగౌరి, ఎంఈఓ-1

గంట్యాడ: మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ–1)గా విజయగౌరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. నాడు–నేడు పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### గ్రంథాలయానికి కుర్చీల వితరణ



గ్రంథాలయానికి కుర్చీలు అందజేస్తున్న దాతలు

లక్కవరపుకోట: తలారి గ్రామంలో చేయూత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయానికి అదే గ్రామానికి చెందిన కొట్యాడ శ్రీనివాస్,కొట్యాడ అప్పలనర్సంలు 20 కుర్చీలను మంగళవారం అందజేశారు.అలాగే అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. రమణ మాస్టారు, గుమ్మడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద



వివేకానంద విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న యువత

చీపురుపల్లి: స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్సు ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి యువకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమణ మాట్లాడుతూ భారతదేశ సనాతన ధర్మాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు.

### సేవలతోనే గుర్తింపు



వేపాడ: కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ సింహాద్రినాయుడు, ఎస్‌ఐ రాజేష్

వేపాడ: ఏ ఉద్యోగికైనా తాను అందించిన సేవలే గుర్తింపునిస్తాయని సీఐ సింహాద్రినాయుడు అన్నారు. మండలంలోని వల్లంపూడి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీ అయిన కానిస్టేబుళ్లు రమేష్, మహేష్, నాయుడును ఎస్‌ఐ రాజేష్‌తో కలిసి మంగళవారం సన్మానించారు.

**హెచ్‌ఎంకు సన్మానం**

గంట్యాడ: రామవరం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి గుంకలాం హైస్కూల్‌కు బదిలీ అయిన వెలమల శ్రీనివాసరావును పాఠశాలలో ఎంపీపీ పీరుబండి హైమావతి, ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు జైహింద్ కుమార్, హెచ్‌ఎం యశోద పాల్గొన్నారు.



గంట్యాడ: హెచ్‌ఎం శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంపీపీ హైమావతి, జైహింద్‌కుమార్

# ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు



చీపురుపల్లిరూరల్: మెట్టపల్లిలో లబ్ధిదారుకు ఎఫ్‌ఎంసీ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



గుర్ల: సొలిపిసోమరాజుపేటలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



వేపాడ: శింగరాయిలో కౌలు రైతుకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



బొండపల్లి : నెలివాడలో ధ్రువపత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ప్రజాప్రతినిధులు



లక్కవరపుకోట: ఖాసాపేటలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



గజపతినగరం రూరల్: కాలంరాజుపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్ఞానదీపిక



దత్తిరాజేరు : టి భూర్జవలసలో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు



గంట్యాడ: నరవ గ్రామంలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ హైమావతి



జామి: వెన్నె గ్రామంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



చీపురుపల్లిరూరల్(గరివిడి): కోనూరులో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

• గ్రామాల్లో కొనసాగుతున్న 'జగనన్న సురక్ష'

గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను నెలకొల్పి వాటి ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య,కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు. చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట నియోజకవర్గాల్లోని గ్రామాల్లో నాలుగోరోజు మంగళవారం 'జగనన్న సురక్ష' క్యాంపులు కొనసాగాయి. కౌలు గుర్తింపు కార్డులు, జనన,మరణ, కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు వాటిని ఉచితంగా అందజేశారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలతో పాటు అర్హులై ఉండి ఏ కారణంతో నైనా సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే వారికి కూడా పథకాలు అందించాలన్న లక్ష్యంతో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గుర్ల మండలంలోని సొలిపిసోమరాజుపేట, గూడేంలో నిర్వహించిన కార్యక్రమానికి అతిథిగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, చీపురుపల్లి మండలంలోని అలజంగి,మెట్టపల్లి గ్రామాల్లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జామి మండలంలోని వెన్నె, బొండపల్లి మండలంలోని నెలివాడ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, వేపాడ మండలం శింగరాయిలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, కొత్తవలస మండలం దేసుపాత్రునిపాలెం, ఎల్.కోట మండలం ఖాసాపేటలో నిర్వహించిన కార్యక్రమాలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లిరూరల్(గరివిడి): అర్తమూరులో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావు

## 'గడప గడపకు' నిధులతో మౌలిక వసతులు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ చంద్రశేఖర్

• ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం పూర్తయిన గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తెలిపారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి సచివాలయం–3లోని ఆంజనేయపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ప్రతీ సచివాలయం పరిధిలో తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలకు, అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఈ నిధులు సిమెంట్ రోడ్లు, కాలువలు, ఇతర పనులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' లాంటి కార్యక్రమం గతంలో ఉన్న ఏ ప్రభుత్వాలు నిర్వహించలేదన్నారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఎంపీటీసీ గిరడ రాందాసు, బెల్లాన వంశీకృష్ణ, మీసాల శ్రీను, కరణం ఆది, మంగళగిరి శ్రీను, తమ్మిన శేఖర్‌పాత్రుడు, నల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 9న అఖిల భారత యాదవ మహాసభ



మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

చీపురుపల్లి: అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న' మన కోసం మన సభను' విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహా సంఘం చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంతు తిరుపతియాదవ్ కోరారు. సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను పట్టణంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి కోసం దేశస్థాయిలో ఈ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 9న మధ్యాహ్నం 3.30 గంటలకు విజయవాడలోని రాజా టోల్ ప్లాజా వద్ద గుంటూరు– విజయవాడ ప్రధాన రహదారిలో ములాయాంసింగ్ యాదవ్ విగ్రహాన్ని సమాజ్‌వాది పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ఆవిష్కరిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఉన్న మైదానంలో బహిరంగ సభ ఉంటుందని, నియోజకవర్గంలోని యాదవులు అంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సంఘం కార్యవర్గ సభ్యులు మన్నేల సూర్యారావు, బర్ల కనకరాజు, జాడ శ్రీనివాసరావు, ఇప్పిలి అప్పారావు, ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# గ్రామస్వరాజ్యం సాకారం



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి, తదితరులు

వేపాడ: మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శింగరాయి గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయం, రూ.20.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను సర్పంచ్ నిరుజోగి వెంకటరావు ఆధ్వర్యంలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ సీఎం జగన్ నెలకొల్పిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలన్నీ అందుతున్నాయని అన్నారు. రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగ్గుబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ పట్నాయక్, పీఆర్ ఏఈ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం: చల్లపేట ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టనున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తి మంగళవారం తెలిపారు. దావాలపేట, బూడిపేట, గంగచోళ్ల పెంట, పత్రువాడ, బంగారమ్మ పేట, సాలిపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 'ఫొటోగ్రఫీ ఎక్స్‌పో' పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వంశీకృష్ణ

చీపురుపల్లి: రాష్ట్ర స్థాయిలో శ్రీకాకుళంలో నిర్వహించనున్న ఫొటో ఎక్స్‌పో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ పట్టణంలో మంగళవారం ఆవిష్కరించారు. ఏపీ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెట్ల నాగ రాజు మాట్లాడుతూ జూలై 8, 9 తేదీల్లో శ్రీకాకుళంలో ఫొటో ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏపీ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఈసీ మెంబర్ లాభాన శ్రీనివాసరావు, చీపురుపల్లి యూనియన్ నాయకులు నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంపల్లి ఎంపీటీసీ మృతి

బొండపల్లి: మండలంలోని ఒంపల్లి ఎంపీటీసీ సభ్యుడు లండా సత్యనారాయణ(55) అనారోగ్యంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం తెలిపారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సి.హెచ్. గౌరీశంకరరావు తదితరులు ఒంపల్లి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

# విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

• జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



లబ్ధిదారులకు అమ్మ ఒడి నమూనా చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో విద్యారంగంపై సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రూ.66,722 కోట్లు ఖర్చు చేసిందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మెట్టపల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అమ్మ ఒడి సంబరాలు మంగళవారం నిర్వహించారు. అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం జగన్ విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. మన బడి నాడు–నేడు పథకంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పా టు జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, అమ్మ ఒడి తదితర పథకాల అమలుతో సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు.పిల్లల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండలంలోని పాలవలస, దేవరాపొదిలాం, రామాంజనేయ కాలనీ పాఠశాలలను హై స్కూళ్లగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. మెట్టపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ. 2 కోట్లు కేటాయించామన్నారు. పాఠశాలలో కళావేదిక నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.ఎంఈఓలు భానుప్రకాశ్, బోసినాయుడు, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, నాయకులు చందక గురునాయుడు, మీసాల ఈశ్వరరావు, ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, దన్నాన జనార్దన్ పాల్గొన్నారు.

# మన్యం వీరుడికి ఘన నివాళి



లక్కవరపుకోట: గొల్జాం హైస్కూల్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి విగ్రహం వద్ద సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు

మన్యం వీరుడు, స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

– కొత్తవలస/గజపతినగరం/చీపురుపల్లి/దత్తిరాజేరు/వేపాడ/మెరకముడిదాం



కొత్తవలస: అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ రామస్వామి, తదితరులు



గజపతినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థి



చీపురుపల్లి: ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట బాలికల గురుకుల పాఠశాలలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గజపతినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ, తదితరులు



చీపురుపల్లి: ఆర్టీసి కాంప్లెక్సు వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష



గజపతినగరం: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు



దత్తిరాజేరు: రాజులరామచంద్రాపురంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న, గ్రామస్తులు,విద్యార్థులు

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



లక్కవరపుకోట: మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మెరకముడిదాం: చినబంటుపల్లిలో మహిళకు పథకాలను వివరిస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మెరకముడిదాం మండలం చినబంటుపల్లిలో మంగళవారం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్మన్, ఎల్.కోట మండలం మార్లాపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొన్నారు. మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్ని ప్రజలను ఆరా తీశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

– మెరకముడిదాం/లక్కవరపుకోట

## విత్తన శుద్ధిపై అవగాహన



రైతులతో విత్తనశుద్ధి చేయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి క్లస్టర్ జమ్మాదేవిపేటలో ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ సన్యాసమ్మ ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తన శుద్ధిపై మంగళవారం అవగాహన కల్పించారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే కొండగంగుబూడి క్లస్టర్ పెదకృష్ణరాజపురంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కో–ఆర్డినేటర్ వెంకటరావు ఆధ్వర్యంలో సుస్థిర వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి



నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

గజపతినగరం: న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, న్యాయవాదుల రక్షణ చట్టం జాతీయ స్థాయిలో వెంటనే అమ లు చేయాలని భారత న్యాయవాదుల సంఘం జిల్లా కమిటీ జనరల్ సెక్రటరి రెడ్డి శ్రీనివాసరావు కోరారు. భారత న్యాయవాదుల సంఘం పిలుపు మేరకు గజపతినగరం సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల డెత్ వెల్ఫేర్ ఫండ్ రూ.10 లక్షలకు పెంచాలని, యువ న్యాయవాదులకు లానేస్తం పథకం కింద ప్రతి నెలా ఆర్థిక సహాయం అందించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. డెత్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.30 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు సీనియర్ న్యాయవాదులు యు.రమేష్, టి.దేవుడు, జి.విద్యాసాగర్, టి.దేవుడు బాబు, ఆర్.శివహరినాథ్‌రావు, సీహెచ్ తిరుపతిరావు,పి.ఆదినారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.